# రేగన్న ప్రగతి బాట




సారపాక: సీడీ ఆవిష్కరిస్తున్న రేగా కాంతారావు, మణుగూరు టౌన్: పర్యటన కోసం బయలుదేరుతున్న నాయకులు

సారపాక, సెప్టెంబర్ 30: ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆ ధ్వర్యంలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ 'వ స్తున్నా మీ కోసం.. రేగన్న ప్రగతి బాట' పేరిట పాటల సీడీ సిద్ధ మైంది. దీనిని ప్రభు త్వ విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావు మణు గూరులోని తన క్యాంప్ కార్యాలయంలో శనివారం ఆవిష్కరిం చారు. ఆయ న మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి ఈ సీడీని సిద్ధం చేసినట్లు చసెప్పారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు పోశం నర్సింహారావు, సొసైటీ చైర్మన్ కుర్రి నాగేశ్వర రావు, బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు ముత్యం బా బు, అడపా అప్పారావు, కోఆప్షన్ సభ్యుడు జావేద్‌పాషా, నా య కులు వట్టం రాంబాబు, తాళ్లపల్లి యాదగిరి గౌడ్, ఎన్ ఎన్.రాజు, వేముల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## 'స్వచ్ఛత' శ్రమదానం



దుమ్ముగూడెం: శ్రమదానం చేస్తున్న విద్యార్థులు

దుమ్ముగూడెం, సెప్టెంబర్ 30: స్వచ్ఛత హీ సేవా కార్యక్ర మంలో భాగంగా స్థానిక ప్రభు త్వ జూనియర్ కళాశాలలో ఎన్ ఎస్ఎస్ వలంటీర్లు శనివారం గంటపాటు శ్రమదానం చేశారు. కళాశాల ఆవరణలోని చెత్తాచెదారాన్ని తొలగించారు. ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ మల్లెల శ్రీనివాస రావు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

అశ్వాపురం, సెప్టెంబర్ 30: స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం లో భాగంగా మండలంలోని రామచంద్రాపురంలో శనివారం శ్రమదానాన్ని ఐటీసీ ఎమ్మెస్కే, వాష్ సంస్థ నిర్వహించింది. సర్పంచ్ కాకా అశోక్, ఉప సర్పంచ్ సురేశ్‌రెడ్డి, వార్డు సభ్యుడు మిట్టకంటి రవి, పంచాయతీ కార్యదర్శి తౌషిఫ్, ఐటీసీ ఎంఎ స్కే వాష్ సంస్థ పీవో విజయ్, ఏపీవో సునీల్ పాల్గొన్నారు.

# అందరికీ అందుబాటులో కార్పొరేట్ వైద్యం

### ప్రభుత్వ విప్ రేగా కాంతారావు



బీపీ పరీక్ష చేయించుకుంటున్న రేగా కాంతారావు

భద్రాచలం, సెప్టెంబర్ 30: ప్రభుత్వ వైద్యశాలల్లో కార్పొరేట్ వైద్య సేవలు అందరికీ అందుతు న్నాయని ప్రభుత్వ విప్, పిన పాక ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. ఆయన రెండు రోజు లుగా అనారోగ్యంతో బాధపడు తున్నారు. రాష్ట్ర మంత్రి కేటీఆర్ భద్రాచలం పర్యటన ఉండ డంతో శనివారం ఇక్కడకు రేగా కాంతారావు వచ్చారు. భారీ వర్షం కారణంగా మంత్రి పర్య టన రద్దయింది. దీంతో, స్థానిక ఏరియా ప్రభుత్వ వైద్యశాలలో రేగా కాంతారావు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అక్కడి వైద్యులు, సిబ్బంది, రోగులతో ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వాల హయాంలో ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరు అధ్వా న్నంగా ఉండేదని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక ప్రధాన ఆస్పత్రులన్నిటిలో సేవలు మెరుగయ్యాయని, కార్పొ రేట్ స్థాయి వైద్యం అందరికీ అందుతున్నదని చెప్పారు.

**అర్బన్ పీహెచ్‌సీ ఏర్పాటుకు స్థలం పరిశీలన**

మణుగూరు టౌన్, సెప్టెంబర్ 30: స్థానిక సుందరయ్య నగ ర్‌లో రూ.1.40 కోట్ల వ్యయంతో నిర్మించనున్న పట్టణ ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం (అర్బన్ పీ హెచ్‌సీ) ఏర్పాటుకు కేటాయిం చిన స్థలాన్ని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు శనివా రం పరిశీలిం చారు. సంబంధిత అధికారులతో కలిసి కొలతలు వేయిం చారు. కార్య క్రమం లో జడ్పీటీసీ పోశం నర్సింహారావు, సొసైటీ చైర్మన్ కుర్రి నాగేశ్వరరా వు, ఎంపీపీ కారం విజ యకుమారి, బీఆర్ ఎస్ నాయకులు ముత్యం బాబు, అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్, రామిడి రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**బాధితులకు పరామర్శ**

భద్రాచలం, సెప్టెంబర్ 30: భద్రాచలం ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్న బీఆర్ ఎస్ అశ్వాపురం మం డల కార్యదర్శి రావుల రాధ మ్మను, పినపాక మండలం బోటిగూడెం గ్రామ స్తుడు సోలం కన్నయ్యను ప్రభుత్వ విప్ రేగా కాంతా రావు శనివారం పరామర్శించారు. వారి ఆరోగ్య పరి స్థితిపై కుటుంబ సభ్యులు, ప్రభుత్వ ఏరియా వైద్య శాల సూపరింటెండెంట్ డాక్టర్ రామకృష్ణ నుంచి వివరాలు తెలుసుకున్నారు.

# పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



టీకా వేస్తున్న డాక్టర్ రవీందర్

పర్ణశాల, సెప్టెంబర్ 30: దుమ్ముగూడెం మండ లంలో పశువులకు గాలి కుంటు వ్యాధి నివార ణ టీకాలు వేస్తున్నట్లు వెటర్నరీ డాక్టర్ రవీందర్ తెలిపారు. ఆ యన శనివారం ఆయా గ్రా మా ల్లో పశువుల యజ మానుల తో మాట్లాడారు. పర్ణశాల, బం డ్రే వు, సున్నంబట్టి, నల్లబల్లి, బైరాగుల గూడెం గ్రామాల్లో 20వేల పశువులు ఉన్నాయని అన్నారు. ఇప్పటి వరకు 12వేల పశు వులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేసినట్లు చెప్పా రు. పశువుల కాళ్లలో బొ బ్బలు, వాపులు వచ్చినట్ల యితే వెంటనే గాలికుంటు వ్యాధి నివారణ టీకా వే యించాలన్నారు. ఇటీవలి వర్షాలతో ఈ వ్యాధి సోకు తున్న దన్నారు. జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ ఫాతిమా, వెటర్నరీ అసిస్టెంట్ నవ్య పాల్గొన్నారు.

## ఐటీఐలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

మణుగూరు టౌన్, సెప్టెంబర్ 30: మణుగూ రులోని ప్రభుత్వ ఐటీఐలో 5వ విడత స్పాట్ అడ్మిషన్లకు అక్టోబర్ 8వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ బడుగు ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో 9వ తేదీన నేరుగా చేరవ చ్చని పేర్కొన్నారు.

## విద్యుత్ సరఫరాకు నేడు అంతరాయం

సారపాక, సెప్టెంబర్ 30: సారపాక సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాకు ఆదివారం అంత రాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఏఈ గుర్రం ఉపేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. సబ్ స్టేషన్ పరిధిలోని సారపాక, మోతేపట్టీనగర్, ఇరవెండి గ్రామాల్లో ఉదయం 7.00 నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండ దని పేర్కొన్నారు. వినియోగదారులు సహకరిం చాలని విజ్ఞప్తి చేశారు.

## బాధితుడికి ఆర్థిక సాయం

అశ్వాపురం, సెప్టెంబర్ 30: కిడ్నీలో రాళ్ల సమ స్యతో బాధపడుతున్న, వైద్య ఖర్చులకు డబ్బు లేక ఇబ్బంది పడుతున్న స్థానిక అంబేద్కర్ నగ ర్‌కు చెందిన ఇరుగు పున్నయ్యకు గౌతమి స్ఫూర్తి ఫౌండేషన్ బాధ్యులు అండగా నిలిచారు. వారు శుక్రవారం పున్నయ్యకు రూ.15వేలు అందిం చారు. ఫౌండేషన్ బాధ్యులు కె.సోమయ్య, ఇ.నారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో పెట్టాలి



మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

దమ్మపేట, సెప్టెంబరు 30 : కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపె ట్టాలని ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్ నరేశ్, రాష్ట్ర కార్యదర్శి కొలికపోగు కాంతారావు, జాతీయ కార్యాలయం నాయకులు శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం దమ్మపే టలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లా డుతూ.. అక్టోబర్ 4న మధ్యాహ్నం 12 గంటలకు అలంపూర్ పట్టణం నుంచి మందా కృష్ణమాదిగ పాదయాత్ర ప్రారంభమవుతుందని, రెండు తెలుగు రాష్ట్రాల నుంచి మాదిగ దండోరా ఉద్యమ శ్రేణులు, ఉపకులాల ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పలువురు ఎంఆర్‌పీఎస్ నాయ కులు పాల్గొన్నారు.

## మేరా మట్టి.. మేరా భారత్



మొక్కలు నాటుతున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

చంద్రుగొండ, సెప్టెంబర్ 30 : మేరా మట్టి మేరా భారత్ కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానో పాధ్యాయురాలు వాసిరెడ్డి క్రిష్ణకుమారి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... దేశం పట్ల ప్రతి విద్యార్థిలో అభిమానం కలిగి ఉండాలని, ప్రాణత్యాగానికి సైతం సిద్ధపడాల న్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యా ర్థులు తదితరులు పాల్గొన్నారు.

## రామయ్యకు స్వర్ణ తులసి పూజలు



నిత్య కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

భద్రాచలం, సెప్టెంబర్ 30: భద్రాచలం సీతారామచంద్ర స్వామి దేవ స్థానం అంతరాలయంలో మూలవరులకు అర్చకులు శనివారం స్వర్ణ తులసి పూజలు చేశారు. తెల్లవారుజామున స్వామికి సుప్రభాత సేవ, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్య పూజలు, నిత్య హోమాలు, నిత్య బలిహరణం నిర్వహించారు.నిత్య కల్యాణ మూర్తులకు బేడా మండపంలో నిత్య కల్యాణం నిర్వహించారు. భక్తులకు ప్రసాదాలు, శేష వస్త్రాలను అందజేశారు.

## కొత్త కొండాపురంలో వైద్య శిబిరం



వైద్య పరీక్షలు చేస్తున్న సింగరేణి వైద్యులు

మణుగూరు టౌన్, సెప్టెంబర్ 30: మణుగూరు మండలం కొత్త కొండా పురంలోని పంచాయతీ కార్యాలయంలో శనివారం సింగరేణి సేవాసమితి, సింగరేణి వైద్యారోగ్య విభాగం ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని డాక్టర్ రవికు మార్ నిర్వహించారు. 73 మందిని పరీక్షించి మందులు ఇచ్చారు. డీజీఎం (పర్సనల్) రమేష్, కొండా పురం గ్రామ పెద్ద కాటిబో యిన కాటయ్య, సింగరేణి ఆసుపత్రి స్టాఫ్ నర్స్ వి.శారద తదితరులు పాల్గొన్నారు.

MOHAMMADIYA
INSTITUTIONS, Arempula, KHAMMAM.
Pharm.D, B.Pharm, M.Pharm, B.Ed. SEATS AVAILABLE
9848090091, 9989788088

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

PLOT FOR SALE



★Iconic Infra హైదరాబాద్ HMDA & DTCP లే అవుట్‌లో ప్లాట్లు విజయవాడ హైవే చౌటుప్పల్, సాగర్ హైవే యాచారం, శ్రీశైలం హైవేలలో. ఫోన్: 9154102338.
NT-310375

★మేడ్చల్ కల్లకల్, కండ్లకోయ IT పార్క్ దగ్గర 28 ఎ. HMDA/ RERA అప్రూవ్డ్, గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో 183- 300 చ॥గ॥ల ప్లాట్స్, గ॥ 19,999/- బ్యాంక్ లోన్. ఫోన్: 7799881102 / 03.
NT-1932-All

★ఖమ్మం, చిల్లకల్లు వంటి పట్టణాలకు చేరువలో వేగంగా అభివృద్ధి చెందుతున్న వత్సవాయి మండల కేంద్రంలో గల మా వెంచర్‌లో 100 గజాల ఇండ్ల స్థలం కేవలం : 4,50,000/- మాత్రమే, సంప్ర : 9030644798
KMM-

అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

WANTED

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో॥ + వ॥ + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-310380-All

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16k to 18k, ఏజెంట్ కమీషన్ 6k. Ph: 9640468899, 9640258899.
NT-310339

WANTED REPORTERS

★Wanted Reporters in Each Mandal all the Districts (Minimum 3 Months Experience Required), immediate appointment @ SWATHI NEWS, Secunderabad. Ph: 7997733373
NT-318380-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.